కరువు సహాయక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్రంలో కరువు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వ స్పందించి కరువు సహాయక చర్యలను వెంటనే చేపట్టాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించడంలో ప్రభుత్వం ఆలస్యం చేసిందన్నారు. కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ 24 న కరువు ప్రాంతాలను ప్రకటించగా ఆంధ్రప్రదేశ్ మాత్రం మంగళవారం ప్రకటించిన అన్నారు. రాష్ట్ర లో 18 జిల్లాలలో,440 మండ లాలలో కరువు విలయ తాండవం చేస్తూ వుంటే కంటి తుడుపు చర్యగా కేవలం 7 జిల్లాలలో 103 మండలాలను కరువు మండలాలుగా వైకాపా ప్రభు త్వం ప్రకటించిందన్నారు.కడప జిల్లాలో 36 మండలాలకు 35 మండలాలలో కరువు తాండవిస్తూ వుంటే ఒక్క మండలాన్ని కూడా కరువు మండలం గా ప్రకటించలేదని అయన ఆవేదన వ్యక్తం చేశారు.కడప జిల్లా మొత్తం మీద 34.10 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. గోపవరం మండలం లో 72.2 శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు.పులివెందుల నియో వర్గం లోని 7 మండలాలలో కూడా తక్కువ వర్షపాతం నమోదైందని పులివెందుల మండలం లో43 .4 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని వెల్లడించారు. రాష్ట్రంలో చాలా మండలాలలో ఉపాధి లేక ప్రజలు వలసపోతున్నారని,కరువు మండలాల పై పున:పరిశీలన జరిపి పున:ప్రకటన చేయాలని కోరారు.యుద్ధ ప్రాతిపాధికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆయుష్మాన్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వేంపల్లె: బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణంరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ మండల ప్రాథమిక పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత గుండె జబ్బుల వైద్య శిబిరాన్ని బుధవారం శశి భూషణ్ రెడ్డి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి గుండెజబ్బులతో విచ్చేసిన పేదలకు ఉచితంగా బీపీ , షుగర్ పరీక్షలేగాక , ఈసీజీ, 2డి ఎకో వంటి అధునాతన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం తీవ్ర వ్యాధిగ్రస్తులను అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్సలపై రెఫర్ చేశారు.కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి మేనేజర్ రామాంజనేయులు, బిజెపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ చంద్రారెడ్డి,మండల శాఖ అధ్యక్షుడు ఎన్ సునీల్ కుమార్,దొంతు సుమన్, మహేష్ ,హరికిష్ణ,మాధవ, గంగయ్య కిష్ణ కిషోర్ పాల్గొన్నారు.

అమరజీవి ఘన నివాళులు

విశాలాంధ్ర కమలాపురం : నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపురం ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగాఅమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుచిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి కడప జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి సురేష్, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు కామిశెట్టి రమణయ్య, గ్రేటర్ వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ బచ్చు సుబ్రమణ్యం, కోశాధికారి శేఖర్,బ్రహ్మం, జనార్దన్, కళ్యాణ్ పలువురు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మదనపల్లె : ఏపీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబునిచ్చారు. బుధవారం 10వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వార్డు కౌన్సిలర్ సుగుణ అంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.తన తండ్రి అడుగుజాడల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పయనిస్తూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు, మునిసిపల్ కమీషనర్ కె.ప్రమీలా, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, పి.రాజేష్, ఎస్.వి.రమణ,వెంకట శివారెడ్డి,ఇర్ఫాన్ ఖాన్,ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు, రామిశెట్టి శివయ్య, సుధాకర్, రహీం, రేణుకమ్మ, కో-ఆప్షన్ మెంబర్ శారదమ్మ, వైఎస్సార్ సీపీ కార్మిక విభాగం షరీఫ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజర్వాయర్లు ఉన్నా ఫలితం సున్నా: ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు, కమలాపురం అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని ముద్దనూరు, వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మండలాల్లోని వ్యవసాయ పొలాలకు సంబంధించి సమీపంలోనే రిజర్వాయర్లు ఉన్నప్పటికీ ఫలితం లేకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లోని పంట పొలాలను పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోతున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. వామికొండ, సర్వారాయసాగర్ రిజర్వాయర్లు ఉన్నప్పటికీ కాలువలు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పంట కాలువల నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని వ్యవసాయ రంగాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చాంద్‌బాష పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అనారోగ్య కారణం వలన న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో బద్వేల్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి రోషన్న ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మొదట పోరుమామిళ్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద టెంకాయలు కొట్టి అక్కడి నుండి గాంధీ బొమ్మ వరకు ర్యాలీగా వస్తూ, బాణసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం గాంధీ బొమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భైరవ ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ, పార్టీ సీనియర్ నాయకులు రామ సుబ్బారావు, లేత్ మిషన్ షరీఫ్, బ్రహ్మయ్య, సీతా వెంకటసుబ్బయ్య, ఇమామ్ హుస్సేన్, కృష్ణారెడ్డి, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, సెట్టెం ప్రతాప్, ప్రొఫెసర్ భాష, సత్యం, మొగల్ రసూల్, కరిముల్లా, జిలాని, చిన్న, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అకౌంట్ సెక్షన్‌లో ఆయన పెత్తనమేంటో ?

- నిబంధనలు పక్కన పెట్టిన అధికారులు
- చక్రం తిప్పుతున్న డేటా ఎంట్రీ ఆపరేటర్
- రిమ్స్ మెడికల్ కాలేజీలో ఈ మతలబేమిటి?

విశాలాంధ్ర -కడప : నెల నెల ఆరు కోట్ల రూపాయల మేరకు జీతాల బిల్లులు చెల్లించడం అంటే అందుకు తగ్గ సమర్ధత ఉండాలి. అలాంటి అకౌంట్ సెక్షన్‌కు నిబంధనల ప్రకారం భాధ్యులను కేటాయించాలి. అయితే రిమ్స్ మెడికల్ కళాశాలలో ఈ మతలబు ఏమిటో కానీ ఇంత కీలకమైన అకౌంట్ సెక్షన్‌కు నిబంధనల ప్రకారం కేటాయించాల్సిన వారిని కాకుండా వేరొకరిని కేటాయించడం, ఆయన తన విధి నిర్వహణను కూడా ఇతరులపై ఆధారపడి చేయాల్సి రావడంతో ఇంకేముంది అక్కడ డేటా ఎంట్రీ ఆపరేటర్ అకౌంట్ సెక్షన్‌లో చక్రం తిప్పుతున్నా డన్న ఆరోపణలు వినవస్తున్నాయి. రిమ్స్ వైద్య కళాశాలలో సుమారు 300 మంది వరకు వైద్యులు, వైద్య ఉద్యోగులు పనిచేస్తుంటారు. వీరందరికీ నెల నెలా జీతాల బిల్లు సుమారు 6 కోట్ల రూపాయల మేరకు చేయాల్సి ఉంటుందని సమాచా రం. అయితే కీలకమైన ఈ అకౌంట్ విభాగానికి కంటిచూపు సక్రమంగా లేని ఒకరికి అప్పగించారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇలాంటి వారికి అక్కౌంట్ సెక్షన్ బాధ్యతలు ఇవ్వకూడదని ఉత్తర్వులు కూడా ఉన్నాయని కొందరు స్థానిక ఉద్యోగు చెప్పుకొస్తున్నారు. అయినా కూడా నిభందన లు పక్కన బెట్టి ప్రస్తుతం అక్కౌంట్ సెక్షన్ కు కేటాయించిన సీనియర్ అసిస్టెంట్ ను అక్కడే కొన సాగిస్తున్నారు. దీంతో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒకరు ఆ సీటుపై పెత్తనం చెలాయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇది బాధ్యత రాహిత్యానికి దారితీస్తుందన్న ఆరోపణలు వినవస్తున్నా రిమ్స్ వైద్య కళాశాలలో సంబంధిత అధికారులు పట్టించుకోకపో వడం వెనుక మతలబు ఏమిటి అని కొందరు ప్రశ్నిస్తున్నారు. రిమ్స్‌లో 9మంది సీనియర్ అసిస్టెంట్లు ఉండగా ఆయనకే ఎందుకు ఈ సీటు కేటాయించాల్సి వచ్చింది అన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని నెలలుగా కీలకమైన నిధుల శాఖ ఆయనకు అప్పగించడంతో ఇదే అదనుగా డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆ పనులు చూస్తూ పెత్తనం చెలాయిస్తున్నారన్న ఆరోపణలకు దారితీస్తోంది. మరి ఈ వ్యవహారంపై రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఏరకంగా స్పందిస్తారో చూడాలి.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెం దుల పట్టణ పరిధిలోని రాజారెడ్డి కాలనీలో కొత్తగా మంజూరైన సామాజిక భద్రతా పింఛన్లను బుధవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమం అమల వుతుందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆశించిన ఫలితాలను అందించిందన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటుచేసిన వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభించింది అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కృషిచేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిలకు మనందరం అండగా నిలవాలని ఆయన కోరారు. అనంతరం ఆ యా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, పాల్గొన్నారు.

సచివాలయ మహిళ ఆరోగ్య కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - మదనపల్లె : గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఆరోగ్య కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కొండయ్యకి యూనియన్ సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏపి గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శాఖలో పనిచేసే ఏఎన్ఎంలు/సచివాలయ హెల్త్ సెక్రెటరీలు వారం రోజుల నుంచి 5 మంది విధులు నిర్వహిస్తున్న సమయంలో చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సచివాలయం ఏఎన్ఎం/హెల్త్ సెక్రెటరీలైన మహిళా ఉద్యోగులకు ఆన్ లైన్ యాప్స్ వలన పనిభారం పెరిగి అధిక ఒత్తిడి గురవుతున్నారన్నారు.దీంతో వారి ఆరోగ్యం దెబ్బతింటోందని, దీంతో విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.సమస్యలన్నీ న్యాయమైనవని భావించి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.దీనిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్పందిస్తూ మహిళా ఆరోగ్య కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుర్రంకొండ:పీలేరు శాసనసభ్యులు చింతల రామ చంద్రారెడ్డి గురువారం గుర్రంకొండ మండలం నడిమి ఖండిక గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పాల్గొంటు న్నారని వైఎస్ ఆర్సిపి నాయకులు సుధీర్ రెడ్డి తెలిపారు. సమస్యలు ఉన్నవారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

బొడ్డే కదిరమ్మ సేవలు అమోఘం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : బొడ్డే కదిరమ్మ చింతరాచపల్లె పంచాయతీకి ఎనలేని సేవలు చేసిందని ఆమె మృతి జీర్ణించుకోలేకపోతున్నామని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి అన్నారు. బుధవారం బొడ్డే కదిరమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఒంటిమిట్ట మండలంలోని పెద్ద ఎత్తున ఆమె అభిమానులు, ఆమె భర్త మాజీ సర్పంచ్ ఒంటిమిట్ట కోదండరామాలయ చైర్మన్ సుబ్బానాయుడు విషయం తెలుసుకున్న వైసీపీ, టీడీపీ, జనసేన నాయకులు పార్టీలకు అతీతంగా హాజరై ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, మేధావులు మాట్లాడుతూ బొడ్డే కదిరమ్మ సర్పంచ్‌గా ఉన్న సమయంలో చింతరాచపల్లె పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించిందని ఆ పంచాయతీలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్యను పరిష్కరించేదని అలాంటిది ఆమె ఈరోజు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొడ్డే రమణ, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట మండల వైసీపీ యువ నాయకులు బొడ్డే రమణ, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి, సిద్ధవటం మాజీ కమిటీ చైర్మన్ శివరామిరెడ్డి, మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కట్టా నారాయణ, వైసీపీ యువ నాయకులు నాగేశ్వరరెడ్డి, మంటపంపల్లె సర్పంచ్ కరీముల్లా బాష, చింతరాచపల్లె సర్పంచ్ ప్రతినిధి పుల్లారెడ్డి, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్‌నాయుడు, చింతరాచపల్లె గ్రామస్తులు ఎర్రయ్యనాయుడు, వైసీపీ యువ నాయకులు శంకర్‌దాదా, కృష్ణ, పుల్లారెడ్డి, పెద్ద ఎత్తున ఒంటిమిట్ట మండలంలోని ఇరుపార్టీలు, ప్రజాసంఘ నాయకులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర -మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక జడ్పి హైస్కూల్ ఎదురుగా వున్న పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాల వేసి,పుష్పాంజలి ఘటించి ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం మరసం ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారితో కలసి అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.అలాగే రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రమే శరణ్యమని గట్టిగా నమ్మి పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మార్పణ ఫలితంగానే భారత దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని గుర్తు చేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి త్యాగాన్ని స్మరించుకొంటూ వారి ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.తెలుగు జాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని వెల్లడించారు.

పాదయాత్రకు సంఘీభావం తెలిపిన బంగారురెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగనన్నా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే రాచమల్లు మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఎంపీపీ శేఖర్‌యాదవ్ పాదయాత్రకు మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి కలిసి గజమాలతో సత్కరించారు. ప్రొద్దుటూరు నుండి నందవరంకు చేస్తున్న ఈ పాదయాత్ర 3వ రోజు మార్గమధ్యలో కలసి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిట్టాబాలాజి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డితో పాటు నంగనూరుపల్లెకు చెందిన యాలం శంకర్‌తో ఇతర నాయకలు కలిసి సంఘీభావం ప్రకటించారు.

రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం కురునూతలలో నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర భవన ప్రారంభంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి రెడ్డెయ్య, సర్పంచ్ రమణయ్య,ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ విజయ భాస్కర రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి ,సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని సేవలను పొందాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను ,మందులను అందించడం జరుగుతొందన్నారు అంతేకాక గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందుబాటులో వుండి రైతులకు అవసరమైన సలహాలు , సూచనలతోపాటు అవసరమైన ఇతర సేవలను అందించడం జరుగుతొందన్నారు. వెలిగల్లు ద్వారా ప్రతి చెరువుకు నీరు చేరడంతో రైతులు పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం ఉండడంతో స్థానిక రైతులు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీపి అంబాబత్తిన రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, రమణయ్య, సిద్ధక నాగిరెడ్డి, ఎంపీటీసీలు జగన్ మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు కొండారెడ్డి, దియ్యల సుబ్బయ్య, నారాయణ రాజు, ఉప్పు శ్రీను,మల్లి రెడ్డియ్య, జయరాం,ఓబుల్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,సీతారామ రాజు, డీలర్ సుబ్బరాయుడు, రమేష్,శేఖర్,వాసుదేవ రాజు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది, వలంటియర్ లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప గ్రామోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: అయ్యప్ప స్వామి గ్రామోత్సవం గాలివీడు పట్టణంలో మాలదారులు ఘనంగా నిర్వహించా రు. బుధవారం ఉదయం ఆధ్యాత్మిక కేంద్రమైన గండి మదుగు పుణ్య క్షేత్రంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయం నుండి గురుస్వాములు, మాలదారులు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహంతో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. కన్నెస్వాములు అయ్యప్ప విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలధారులు అయ్యప్ప భక్తి పాటలు పాడుతూ ముందుకు సాగారు.

నాని, ఆర్జీవీ, సంయుక్త మీనన్‌లతో జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషిచేసే ఛానల్ జీ తెలుగు. నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేం దుకు ప్రతి సంవత్సరంవలె 2023 సంవత్సరానికిగానూ ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ఉత్సవాన్ని నిర్వహించింది. మహిళల ప్రాధాన్యత ఇనుమడించేలా ప్రత్యేకమైన పింక్ కార్పెట్, జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రధానోత్సవం పార్ట్- 1 ప్రేక్షకులను అలరించింది. ఇక, ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ ఆదివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణాలు, మరపురాని అనుభవాలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ అయిన ప్రదీప్ మాచిరాజు-రష్మీ గౌతమ్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఇక, ఈ సందర్భంగా సీరియల్స్, జీ తెలుగు కుటుంబంపై ఆర్జీవీ ప్రశంసలు కురిపించారు. నేచురల్ హీరో నాని రాకతో కార్యక్రమం మరింత సరదాగా మారింది. ప్రముఖ యాంకర్ సుమ, రాజీవ్ కనకాల తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఈ అవార్డు వేదికపైనే జరుపుకున్నారు. వీరి ప్రేమ కథకు ప్రేక్షకులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేలా ద్రౌపదిగా నయని నటన, రష్మీ, కావ్య కళ్యాణ్ రామ్‌ల అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఉత్తమ యాంకర్, ఎవర్ గ్రీన్ కపుల్, పాపులర్ మేల్ ఫేస్ వంటి అవార్డులతో పాటు మరిన్ని అవార్డులతో నటీనటులను సత్కరించింది జీ తెలుగు. సరదాగా సాగిన ఈ కార్యక్రమానికి బుల్లితెర నటీనటులతోపాటు టాలీవుడ్ తారలు, ప్రముఖులు హాజరై మరింత కళను జోడించారు. నవంబర్ 5న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే జీ కుటుంబం అవార్డ్స్ పార్ట్-2లో నైట్ ఆఫ్ గ్లిట్జ్ అండ్ గ్లామర్‌ను సెలబ్రేట్ చేసుకుంది. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, సుహాస్, పాయల్ రాజ్పుత్, తరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విసిట్‌లో భాగంగా అమృత్ ఫేస్ 1 పథకం కింద ఏర్పాటు చేసినటువంటి పైప్ లైన్‌ల ప్రక్రియలను ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు అమృత్ కాంట్రాక్టర్ వారితో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా రిమ్స్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నటువంటి పైప్‌లైన్ ని పరిశీలిస్తూ పైప్లైన్ యొక్క పనులను పూర్తి అయిన వెంటనే బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం సంజన సర్కిల్ వద్ద 300 పైప్ లైన్ పనులను పరిశీలిస్తూ ఆ యొక్క పనులను ఇంటర్ కనెక్షన్ ఏర్పాటు చేసిన వెంటనే ఫిట్స్ ఫిల్ చేసి రోడ్డు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓం శాంతి నగర్ వద్ద ఉన్నటువంటి 300 మీటర్ల లైన్ కాలువ పరిశీలిస్తూ వాటర్ సప్లై సమస్యలు ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. పాత కడప ఈఎల్ఎస్ఆర్ నందు ఇంటర్ కలెక్షన్స్ ఇచ్చి ట్యాంకు నాకు వాటర్ ఏర్పాటు చేయాలని అనంతరం అవుట్లెట్ ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్ ఇచ్చి ప్రజలకు నీటిని అందించే విధంగా కృషి చేయవలసిందిగా అధికారులు చేయాలని సూచించారు . వెంటనే ప్రణాళిక సిద్ధం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈలు వేణుగోపాల్, రాజేష్, ఏఈలు మణి, గోపాల్ రెడ్డి, ఫిట్టర్ రాము, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారంటీ

మాజీ ఎమ్మెల్యే వరద, యువనాయకులు కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువనాయకులు కొండారెడ్డిల ఆధ్వర్యంలో 1వ రోజు 'బాబు ష్యూరిటీ-భవిశ్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక గోపవరం పంచాయతీలోని భగత్‌సింగ్ కాలనీలో ఇంటింకి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ, వైకాపా ప్రభుత్వ అరాచక పరిపాలనను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు తల్లికివందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం ద్వారా ఇంటింటికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రైతన్నలకు ప్రతిఏటా రూ.20వేలు ఆర్థికసహాయం తదితర పథకాల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని సంక్షేమపథఖాలను రద్దు చేశారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ఒక ప్రక్క అభివృద్ధి మరో ప్రక్క సంక్షేమం చేయగల సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వుసి చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపవరం మాజీ సర్పంచ్ అల్లాబకాష్, బచ్చలప్రతాప్, ఎర్రన్న, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డితో పాటు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తితో ఆంధ్రరాష్ట్ర అవతరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: పొట్టి శ్రీరాములు కృషి పట్టుదల పోరాటంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాడిందని మండల విద్యాశాఖ అధికారి చక్రేనాయక్ పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా బుధవా రం స్థానిక ఎంఆర్సి భవనంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరవధికంగా 58 రోజులు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని నిలబెట్టిన ఘనత శ్రీరాములుది అన్నారు. నేటి సమాజం స్వార్థం విడనాడి దేశభవిష్యత్ కోసం పోరాటం చేయాలన్నారు. విద్యార్థులు ఆమహనీయుడు పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి, ఎంఈఓ 2వెం కటసుబ్బయ్య అపాస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు ఎమ్మార్సీ సిబ్బంది ఎంఐఎం రామాంజనేయులు మల్లికార్జున, సిఆర్పిలు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం పతనం ఖాయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలలో చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పతనం ఖాయమని తెలుగుదేశం పార్టీ కడప మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలంకానిపల్లి లక్ష్మిరెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్మోహన్ రెడ్డిలు అన్నారు. బుధవారం కడప నగరంలోని 14వ డివిజన్ ఇన్చార్జి ఆమూరి బాలదాస్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన వల్ల రాష్ట్రంలో రైతాంగం కుదేలైందన్నారు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిలో నడవాలని ముందస్తు ప్రణాళికను చేపట్టారన్నారు. శ్రీ శక్తి ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం ఉందని సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు బస్సులో ఉచిత ప్రయాణం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ఉన్నారని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ గతం కంటే మెరుగుల ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కొండ సుబ్బయ్య, అడ్వకేట్ శంకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, జయరాం రెడ్డి, చిప్పగిరి శీను, అశోక్, ఏసన్న, నాగేంద్రనాయుడు, శేషయ్య నాయుడు, మురళీకృష్ణ,శంకరయ్య, రాజు,విద్యాసాగర్, గంగులయ్య, అనిల్, వంశీ, భరత్, ప్రవీణ్, సుబ్బరాయుడు, మనోహర్, చైతన్య, మహిళా నాయకురాలు స్వర్ణలత, నిర్మల, ఉమాదేవి, మల్లేశ్వరి,నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - వల్లూరు : పరిస రాలు పరిశుభ్రంగా ఉంచు కున్నప్పుడే ఆరోగ్య వం తులుగా ఉంటామని పంచాయతీ కార్య దర్శి రియాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొట్లూరు గ్రామం నందు గ్రామ ప్రజలు మురుగునీరు రోడ్లపై వేయడంతో రోడ్లంతా బురదమయం అయ్యాయి. సర్పంచ్ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ మురుగునీరు రోడ్లపై వేయడం ద్వారా నీరు నిలబడి దోమలు ఎక్కువ పెరిగే అవకాశం ఉంది. దోమకాటు ద్వారా విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని అన్నారు. మురుగునీరు రోడ్లపై పడేయొద్దని గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, ఎంపీటీసీ, నాయకులు మస్తాన్, నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, వీఆర్వో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

బాబు ష్యూరిటీతో భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆదేశానుసారం టీడీపీ నాయకులు ప్రొద్దుటూరు నియోజికవర్గంలోని గోపవరం పంచాయతీలో గల యానాది కాలనీలో బాబు ష్యూరిటి-భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, ఈవి సుధాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్‌చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, నల్లబోతుల నాగరాజు, తాటి శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యం బస్తాలు స్వాధీనం

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండల పరిధిలోని అద్దాలమర్రి క్రాస్ రోడ్డు వద్ద 300 బస్తాలు ప్రభుత్వ సబ్సిడీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆర్కేవ్యాలీ రంగరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బుధవారం తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా.. ప్రొద్దుటూరు పెన్నా నగర్ ప్రాంతానికి చెందిన మహబూబ్ షరీఫ్ తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు లారీ ద్వారా కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా సబ్సిడీ బియ్యాన్ని రవాణా చేస్తుండగా, వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు వీరిపై కేసు నమోదు చేసి, అక్రమ బియ్యాన్ని, లారీని చక్రాయపేట తహసీల్దార్ కు అప్పగించినట్లు తెలిపారు.

అమరజీవికి ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం చైర్మన్ కోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేశారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన శ్రీరాములు త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి, చిని రైతులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌పిఎఫ్ జిల్లా మహాసభలు వాయిదా

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: కడప నగరంలో వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఈనెల 3,4,5 వ తేదీలలో నిర్వహించాల్సిన స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ జిల్లా మహాసభలు అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పైడిపల్లి కిషోర్ తెలిపారు. ఎస్ పి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ రామ్మోహన్ ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్స చేయించుకుంటున్న సందర్భంగా వాయిదా వేశామని ఆయన స్థానిక ఎస్ పి ఎఫ్ కార్యాలయంలో బుధవారం మీడియాకు వెల్లడించారు. తదుపరి జిల్లా మహాసభల తేదీల వివరాలను ప్రకటిస్తామని కిషోర్ వెల్లడించారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు రాష్ట్ర ప్రజల కోసం తన ప్రాణాల ను త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆయనను మరువలేమని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జి వివిఎస్ అమీర్‌బాబు అన్నారు. బుధవారం సాయంత్రం వారి కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతార దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్క తెలుగు మాట్లాడే ప్రజానీకం ఆయనను గుర్తు చేసుకొని నివాళులు అర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, అబ్దుల్, రాయల్ కరిముల్లా, మైనార్టీ నాయకులు నాసర్ ఆలీ, నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ఈ నెల 3నుంచి 5వ తేదీ వరకు అనకాపల్లిలో నిర్వహించే 67వ స్కూల్‌గేమ్స్ అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు పులివెందులకు చెందిన క్రీడాకారులు వి చందు, డి సుశాంత్‌లు ఎంపికైనట్లు ఇండోర్ స్టేడియం ఇన్‌చార్జి శేఖర్ తెలిపారు. ఎంపికైనా క్రీడాకారుల పట్ల ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, సీఈఓ సాయిగ్రేస్, చీఫ్‌కోచ్ అమృతరాజ్, కోచ్ రవికుమార్‌లు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో వారు అత్యుత్తమ ప్రతిభ చూపాలని వారు ఆకాంక్షించారు.

20కుటుంబాలు బీజేపీలో చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ప్రజలు స్వచ్ఛందంగా భారతీయ జనతాపార్టీకి దగ్గరవుతున్నారని బీజేపీ నియోజికవర్గ ఇంచార్జ్ మత్నూరు సుబ్బరాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల కమిటీతో పాటు గ్రామస్థాయిలోని బూత్ కమిటీలను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 20కుటుంబాలకు బీజేపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసే పార్టీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పుష్కలంగా నిధులు అందిస్తున్న రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. వర్షాలు లేక కరువు తాండవిస్తున్న కడప జిల్లాలో కరువు మండలాలను ప్రకటించకపోవడం బాధాకరమైన విశయం అన్నారు. బీజేపీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా ముడమాల గ్రామానికి చెందిన విజయ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వారి వెంట బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కరువు ముంచుకొచ్చినా..ప్రభుత్వానికి కానరాదేం..!

కరువు మండలాల ప్రకటనలో మొండిచేయి- మండలంలో అత్యల్పంగా 6మి.మీ. వర్షపాతం
నిలువునా ఎండుతున్న పంటలు- లబోదిబోమంటున్న కర్షకులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఖరీఫ్..అన్నదాతలకు అప్పులు మిగిల్చింది. భూమినే నమ్ముకున్న రైతుకు జీవనం భారంగా మారింది. రూ.వేల కోట్లు పెట్టుబడులు పెట్టి పంటలు సాగుచేస్తే సీజన్ ఆరంభం నుంచి వర్షాభావ పరిస్థితులు వెంటాడుతూనే ఉన్నాయి. పంటలు చేతికి వచ్చే వరకు వానలు లేవు. ఫలితంగా భారీగా నష్టపోయారు. వైఎస్ఆర్ జిల్లాలో ఈ ఏడాది కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా సాగు చేసిన అనేక పంటలు ఓ వైపు ఎండిపోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల జాబితాను ప్రకటించింది. అయితే జిల్లాలో ఏ ఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడంతో రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అన్నమయ్య జిల్లాలో మాత్రం కేవలం 18 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం గమనార్హం. వ్యవసాయ శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినట్లు ఈ ఏడాది సాధారణ వర్షాలు కనుమరుగయ్యాయి. ఫలితంగా కరువు ఛాయలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. పారిశ్రామిక ప్రాంతంగాగుర్తింపు పొందిన ఎర్రగుంట్ల మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 164 హెక్టార్లు అలాగే రబీ సీజన్ ముందస్తులో 970 హెక్టార్లలో మినుము పంటను రైతులు సాగు చేశారు. ఖరీఫ్ సీజన్‌కు సంబందించి 1250 హెక్టార్లలో పత్తి, 270 హెక్టార్లలో కంది పంటలు సాగయ్యాయి. సహజంగా సెప్టెంబరు మాసంలో 130మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా అత్యధికంగా 150మి.మీ. మేర వర్షపాతం నమోదైంది. అయితే అక్టోబర్ మాసంలో 140 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా కేవలం 6మి.మీ. మాత్రమే కురవడం రైతులకు శాపంగా మారింది. ఇక్కడి వ్యవసాయ అధికారులు ప్రస్తుత పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. మరో వారం పదిరోజులు ఇదే పరిస్థితి కొనసాగితే సాగు చేసిన పంటలన్నీ వందశాతం ఎండిపోయే ప్రమా దం ఉన్నట్లు వారే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయి నివేదికలను బుట్ట దాఖలు చేస్తూ కరువు మండలాల జాబితాలో ఏకంగా జిల్లానే విస్మరించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. జిల్లా వాసి ముఖ్య మంత్రిగా ఉన్నప్పటికీ వ్యవసాయ రంగంపై శీతకన్ను పడడం జిల్లా కర్షకులను కలచివేస్తోంది. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఈమారు ఏర్పడిన ఒట్టి కరువును విస్మరించడం ఏ మేరకు సబబో పాలకులు సమాధానం చెప్పాల్సి ఉంది. ఇదిలా ఉండగా సీపీఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కరువు మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలనకు నడుం బిగించింది.

యాకూబ్ సాబ్ మసీద్ రెండు కుటుంబాలకే పరిమితం కావడం బాధాకరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర నడిబొడ్డున ఉన్న యాకూబ్ సాబ్ మసీదు కాంప్లెక్స్‌లో 62 రూములు ఉంటే, ముప్పై రూములు ఉన్నట్లు చెప్పడం సరికాదని వైసిపి మైనార్టీ లీడర్ సుభాన్ బాషా మండిపడ్డారు. బుధవారం ఈ సందర్భంగా కడప నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆయన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడుతూ యాకూబ్ సాబ్ మసీదు కాంప్లెక్స్‌లో ఉన్న రూములను పరిశీలించారు. యాకూబ్ సాబ్ మసీదు రెండు కుటుంబాలకే పరిమితం కావడం బాధాకరమని, బాడుగా రూపంలో ఎక్కువ మొత్తం డబ్బులు వసులు చేస్తూ, తక్కువ మొత్తం చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున యకూబ్ సాబ్ మసీదుకు ఆదాయం వస్తుంటే ఎందుకు అభివృధి చేయలేదని ఆయన ప్రశ్నించారు. నిసార్‌కు అగ్రిమెంట్ చేసే హక్కు ఎవరికీ ఇచ్చారని, యకూబ్ సాబ్ మసీదు నిర్వహణ వ్యవహారంపై సమగ్రంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడైనా మసీదులకు ఒక్కటే కమిటీ ఉంటుందని, కానీ ఈ యకూబ్ సాబ్ మసీదులో మూడు కమిటీలు ఉండడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.

దోమల నివారణకు పైరత్రం పిచికారి చేయాలి

విశాలాంధ్ర-తొండూరు: దోమల నివారణ కోసం పైరత్రం పిచికారి చేయాలని మలేరి యా అసిస్టెంటు అధికారి వెంకటరెడ్డి పేర్కొన్నారు. తొండూరు మండలం బూచుపల్లి గ్రామంలో బుధవారం దోమల నివారణ కోసం పైరత్రం చల్లిన అనంతరం ఇంటింటా సర్వే నిర్వహించారు. తర్వాత మలేరియా, డెంగ్యూ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మంచినీటి నిల్వలలో పెరిగే అనాఫిలిస్ దోమ మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయన్నారు.. ఇంటి పరిసరాల్లోని చిన్న చిన్న నీటి నిల్వలలో పెరిగే ఏడిస్ దోమ డెంగీ చికెన్ గున్యా వ్యాధిని వ్యాప్తి చేస్తాయన్నారు.. మురికి నీటి నిల్వలలో పెరిగే క్యూలెక్స్ దోమ బోదవ్యాధి. మెదడు వాపు వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. దోమల వ్యాప్తిని అరికట్టుటకు ఇంటి మురికి కాలువలో చెత్త చెదారం వేయకూడదన్నారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను, పాత్రలను శుభ్రపరిచి తిరిగి నీరు నింపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమము లో సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య సీనియర్ అసిస్టెంట్. నరేష్, యం.హెచ్. ఈ.ఓ .ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్,ఆదిలక్ష్మి, గంగా గౌరీ పాల్గొన్నారు.

లక్కీడిప్ విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల ప్రజా రవాణా సంస్థ డిపో కార్యాలయంలో బుధవారం లక్కీడిప్ విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఇన్‌చార్జి డిపోమేనేజరు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయాణరంగంలో ప్రజా రవాణ సంస్థ విశిష్ట సేవలందిస్తోందన్నారు. ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. కాగా పల్లెవెలుగు బస్సులలో ప్రయాణించే ప్రయాణీకుల టికెట్‌తో పాటు వారి వివరాలను సేకరిస్తామన్నారు. నెలకొకసారి డిప్ పద్దతిన ముగ్గురు ప్రయాణీకులను ఎంపిక చేస్తామన్నారు. ఇందుకు పులివెందులకు చెందిన ఎమ్ మేరీ, లక్ష్మిప్రభ, పద్మావతిలు బహుమతులకు ఎంపికయ్యారన్నారు. ఈ బహుమతులను మధుమేహవ్యాధి నిపుణురాలు చంద్రలేఖ, శ్రీలక్ష్మివెంటకేశ్వర మెడికల్స్ వారు స్పాన్సర్ చేశారన్నారు. సురక్షిత ప్రయాణానికి ప్రజా రవాణ సంస్థ బస్సులలోనే ప్రయాణించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాపిక్ ఇన్‌స్పెక్టరు కుల్లాయప్ప హెడ్‌గార్డు

అమృత కలశ యాత్ర విజయవంతం

విశాలాంధ్ర-పులివెందుల: ఆజాదీకా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అమృత కలశ యాత్ర విజయవంతమైనట్లు కడప నెహ్రూ యువ కేంద్రం అధ్యక్షుడు మణికంఠ, అలాగే పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని కలశాల రూపంలో అధికారులు తమకు అప్పగించారన్నారు వీటిని అక్టోబర్ 6 వ తేదీన వైయస్సార్ జిల్లా నుంచి ఢిల్లీకి బయలుదేరామన్నారు. ఢిల్లీ చేరుకున్న అనంతరం అమృత కలశాలలో దేశ ఐక్యత రాగాన్ని చాటుతో ర్యాలీ నిర్వహిం చామన్నారు. మట్టి కలిశాలను రాజభవన్ లో అప్పగించిన అనంతరం మంగళవారం అక్కడి అధికారులు జాతిని ఉద్దేశించి సందేశం ఇచ్చారన్నారు. స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులకు కూడా దేశ రాజధాని చూసే చక్కటి అవకాశం కల్పించిన నెహ్రూ యువ కేంద్రం, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్ లోకల్ సెంటర్ నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర-కడప : ఉమ్మడి కడప కర్నూలు జిల్లాల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ లోకల్ సెంటర్ చైర్మన్‌గా డాక్టర్ వి.ఆదినారాయణరెడ్డి, గౌరవ కార్యదర్శిగా ఇ.ఆర్.ఎ. వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు. కడప నగరంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కడప లోకల్ సెంటర్ నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కడప జిల్లా పరిధిలో గల ఐఈఐ కడప లోకల్ సెంటర్ చైర్మన్ ఆదినారాయణరెడ్డి ప్రొఫెసర్ ఆఫ్ ఈసీఈ డిపార్టుమెంట్ కేఎస్ఆర్ఎంలో పనిచేస్తున్నారు. నూతన చైర్మన్ డా.వి.ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి ఇంజనీర్ల సహకారంతో వీలవుతుందని అన్నారు. గౌరవ కార్యదర్శి ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కడప లోకల్ సెంటర్ అభివృద్ధికి శాయశక్తులా నిబద్ధతతో కృషి చేస్తామన్నారు. ఈ నూత న కార్యవర్గ సభ్యులుగా గంజికుంట గణేష్, వెంకటరమణయ్య, వై.వెంకటసుబ్బారెడ్డి, ఎన్. చౌడప్ప, ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, హేమలత, ఎన్.షెహనాజ్, రామకృష్ణారెడ్డి, రామచం ద్రరాజు, మద్దెల వెంకటేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని విభాగాలకు చెందిన ఇంజనీర్లు, పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో నూతనంగా నిర్మించిన టిడిపి కార్యాలయాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి దంపతులు ప్రత్యేక హోమంలో పాల్గొన్నారు. వేదమంత్రోచ్చారణల నడుమ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కన్పించింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎక్కడా లేని విధంగా అన్ని హంగులతో పులివెందుల పట్టణంలో టిడిపి కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. గత కొంత కాలంగా టిడిపి కార్యాలయం లేని లోటు బిటెక్ రవితో చొరవతో తీరిందన్నారు. ఇక ఇప్పటి నుంచి టిడిపి సంబంధించిన అన్ని కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దూరు వెంకటరామిరెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి, మాబాష, తూగుట్ల రాఘవరెడ్డి, మారెడ్డి భరత్‌రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబుతోనే 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

సుందరయ్యనగర్‌లో ఇంటింటికీ టీడీపీ
ఆరు మాసాల్లో సమస్యలు పరిష్కరిస్తా
టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్ హామీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీల అమలు ద్వారానే రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పురపాలిక పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన బాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ కాలనీలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే చేకూరే ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. భూపేష్ నేరుగా ప్రజలను కలుసుకొని ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన విలేక రులతో మాట్లాడుతూ ప్రజల్లో చంద్రబాబు నాయుడుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రభుత్వం ఆధారాలు లేని కేసులు నమోదు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగనున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ముఖ్యమంత్రి జగన్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే తాను ఎమ్మెల్యే హోదాలో ఆరు మాసాల వ్యవధిలో సుందరయ్య నగర్ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు అక్కడి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భూపేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు బాణాసంచా పేలుళ్లు, పూలవర్షం కురిపిస్తూ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డితో పాటు సంజీవ్, శివ, వినయ్, దొరబాబు, భాస్కర్, శేఖర్, వెంకటేష్, పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

5,6 తేదీల్లో సీపీఐ కరువు బృందం పర్యటన

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో కరువు మండలాలలో పరిశీలించేందుకు నవంబర్ 2 నుండి జరగబోవు సిపిఐ రాష్ట్ర బృందం కరువు పర్యటనలో భాగంగా నవంబర్ 5, 6 తేదీలలో జిల్లాలో జరుగు సిపిఐ కరువు బృందం పర్యటనకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు, పి.హరినాథ్ రెడ్డి హాజరుకానున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర తెలిపారు. గినంత వర్షపాతం నమోదు కాక మరో మారు కడప జిల్లా కరువు వాతన పడిందని ప్రకటించిన 103 కరువు మండలాల జాబితాలో కడప జిల్లాలో ఒకటి కూడా లేకపోవడం జగన్మోహన్ రెడ్డి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని, తక్షణం కరువు మండలాల జాబితాలో చేర్చి ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 5,6 తేదీల్లో సిపిఐ రాష్ట్ర బృందం జిల్లా పర్యటన జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర వెల్లడించారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం జరిగిన జిల్లా స్థాయి సంఘ సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధులు కరువు పై చర్చించకపోవడం విచారకర ఉన్నారు. రాష్ట్రంలో కరువు మండలాలలో పరిశీలించేందుకు నవంబర్ 2 నుండి జరగబోవు సిపిఐ రాష్ట్ర బృందం కరువు పర్యటనలో భాగంగా నవంబర్ 5, 6 తేదీలలో జిల్లాలో జరుగు సిపిఐ కరువు బృందం పర్యటనకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు, పి.హరినాథ్ రెడ్డి హాజరుకానున్నట్లు వారు తెలిపారు.

టీడీపీ కార్యలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పులివెందులలో నూతనంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు కొండారెడ్డి పాల్గొన్నారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వారికి బీటెక్ రవి సాదారంగా ఆహ్వానించి, అనంతరం జిల్లాలో టీడీపీ బలోపేతంపై చర్చించుకున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజికవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యకర్తలకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని, వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు.

సహకార బ్యాంక్‌కు ఖాతాలను పెంపొందించండి: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: సహకార పరపతి సంఘం డీసీసీ బ్యాంక్‌కు ఖాతాలను పెంపొందిం చేందుకు గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం డీసీసీ బ్యాంక్ మేనేజర్ రాజామణి వారి సిబ్బందితో కలిసి మండల అధ్యక్షులు వారితో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జనరల్ మేనేజర్ దృష్టికి కూడ బ్రహ్మంగారి మఠం సహకార పరపతి సంఘం సమస్యలపైన వారి దృష్టికి తీసుకువెళ్లామని ఆయన అనుమతితో సహకార పరపతి సంఘం డీసీసీ బ్యాంక్‌ను అనుమతి ఇచ్చారని, ఖాతాలు కూడ పెపొం దించి వ్యాపారస్థులకు బ్యాంకులో ఖాతాలు పొందేవిధంగా చూసు కోవాలని, రైతుల నుండి విధ్యార్థుల వరకు ఖాతాలు పెంచుకునే విధంగా చూడాలని వారికి తెలిపారు. జరుగుతున్న సొసైటీ నూతన భవణాన్ని పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వీరబ్రహ్మం, మేనేజర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలతో ఏఐటీయూసీ ఆవిర్భావం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఎందరో విప్లవ అమరవీరుల ప్రాణ త్యాగాలతో ఏఐటీయూసీ ఆవిర్భావం జరిగిందని వారందరి అడుగులో అడుగువై ముందుకు సాగాలని పోరుమామిళ్ళ ఎస్సై మల్లికార్జున రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ లు పేర్కొన్నారు. ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పోరమామిళ్ల పట్టణంలో గాంధీ బొమ్మ, ఆటో స్టాండ్, హమాలి, సివిల్ సప్లై హమాలీ, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఏఐటీయూసీ జెండాలు ఎగుర వేసి ప్రాణ త్యాగదనులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు కేశవ, సుబ్బారెడ్డి, జకొబ్, చెన్నయ్య , ఏఐటీయూసీ నాయకులు మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, చెన్నయ్య, పీరయ్య, అద్భుల్ ఖాదర్,చంద్ర, నాగేష్, గురప్ప, ఆంథోనీ, సఫా, విశ్వాసము, ఖాసింబి, షాహిదా, శ్రీను, పాల్గొన్నారు.

కరాటేలో బంగారు పతకం సాధించిన మనస్వి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అండర్-9 ఏజ్ కేటగిరీకి చెందిన పి.మనస్వికి చిన్నప్పటి నుండి ఆసక్తిని గమనించిన తల్లిదండ్రుల యొక్క ప్రోద్బలంతో కరాటేలో శిక్షణ పొందిన మనస్వి అనే విద్యార్థి గురుకుల్ విద్యాపీఠ్ హైస్కూల్‌లో 3వ తరగతి చదువుతోంది. కరాటే పోటీలలో జోన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ప్రతిభ కనబరచి రాణిస్తోంది. అక్టోబర్ 28న కాకినాడలో జరిగిన కరాటే పోటీల్లో తన సత్తా చాటి బంగారు పతకాన్ని గెలుచుకుంది. నవంబర్ 20వ తేదీన 2023వ సంవత్సరంలో నేపాల్ దేశంలో జరిగే తైక్వాండో పోటీలో ఈ అమ్మాయి పాల్గొనబోతోంది. ఒలంపిక్స్‌లో ఇండియాకు మెడల్ తీసుకురావాలని గురుకుల్ విద్యాపీఠ్ సీఈవో ఎ.ఎల్.వివేకా నంద, తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పల్లవి, హెడ్మాస్టర్ ఎన్.మునిచంద్ర, వి.పి. నరసింహ, ఎ.ఓ.ఆకాశనందన్, క్యాంపస్ ఇన్‌చార్జి సర్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్రావతరణ దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేల్ : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. బద్వేల్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగరవేసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న, గౌరవ సలహాదారు పుల్లంరాజు, ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిచ్చయ్య, సుబ్బరాయుడు, గురుస్వామి, ఆనందరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



జాతీయ రహదారి నిర్మాణం ప్రజాభిప్రాయం ప్రకారమే నిర్మాణం జరగాలి

విశాలాంధ్ర-మదనపల్లి: అమ్మచెరువు మిట్ట వద్ద జాతీయ రహదారి నిర్మాణం ప్రజలకు అనుకూలంగా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారి నిర్మాణం చేయాలని సిపిఐ, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కొన భాస్కర్ మాట్లాడుతూ ఎన్ హెచ్ నిబంధనల ప్రకారం సర్వీస్ రోడ్డును నిర్మించాల్సిన అధికారులు సర్వీస్ రోడ్డును నిర్మించకపోగా రోడ్డును పది అడుగులు లోతు మట్టిని తవ్వి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని, పది అడుగులకుపైగా మట్టిని తీస్తే మిట్టప్రాంతంలో ఉన్న ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని ఎన్‌హెచ్ ఏఇ మదుతో చర్చించామని,అతనుపై అధికారులతో మాట్లాడి చెప్పుతానని చెప్పడం జరిగిందన్నారు.అదేవిధంగా కోల్డ్ స్టోరేజ్ వద్ద జాతీయ రహదారి నిర్మాణం స్రైట్ వేస్తామని హామీ ఇచ్చారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుమల, సుధాకర్ నాయుడు, నాగరాజు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ఓటర్ లిస్ట్ ప్రకారం అభ్యంతరాలు తెలియజేయండి:నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: క్షేత్రస్థాయిలో ఓటర్ లిస్ట్ ప్రకారం పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో తమ ఓట్ల ఉన్నాయాలేదా, మార్పులు,చేర్పులు సరిచేసు కోవాలని తెలుగుదేశంపార్టీ పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కోరారు.ఆయన తమ స్వగ్రామం నగిరిపల్లెలో నియోజకవర్గ స్థాయిలో మండల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు,బూత్ ఏజంట్లు, గ్రామ కమిటీ అధ్యక్షులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పట్టణ,గ్రామ కమిటీ సభ్యులకు నూతన ఓటర్ లిస్ట్ ముసాయిదా అందరికి అందజేశారు.ఆయన మాట్లాడుతూ తమ గ్రామాల్లో ఓటర్ల అభ్యంతరాలు, అవకతవకలు ఉంటే భూత్ లవారిగా దృష్టికి తీసుకువెళ్లి సమస్యలుపరిష్కరించాలని ప్రతి ఓటర్ను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. లేనిపక్షంలో అవసరమైతే ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ ప్రక్రియ పదిరోజుల్లో పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు: జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్ర రాష్ట్రం కోసం అమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణ త్యాగమర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జౌళి బజారు వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనకు తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రరాష్ట్రం సాధనకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కృష్ణా యాదవ్, సీనియర్ నాయకులు ఈశ్వరయ,పోలి మురళి రెడ్డి, గోవింద్ బాలకృష్ణ, దాసరి పెంచలయ్య, దండు గోపి, సుబ్బరాజు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సత్యం, అర్యవైశ్య సంఘం ప్రముకులు అన్నపూర్ణ మురళి, అశోక్, పేరకం శంకర్,రాజేష్, అవినాష్, శరత్, ఏశ్వంత్, నరేంద్ర, ఇంద్ర, చంద్ర, లక్ష,చంద్ర, సురేష్, జయసింహ, మనిక్యం, మధు, పురుషోత్తం, వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూర్తిదాయకం:డిఈవో

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలోని స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు అన్నమయ్య జిల్లా డీఈవో శ్రీరామ్ పురుషోత్తం పాల్గొని పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆఫీస్ ఏడి ప్రసాద్ బాబు, సిబ్బంది, స్కూల్ గేమ్స్ సెక్రటరీ వసంత, ఏపీ పీఈటీ అసోసియేషన్ కార్యదర్శి వీరంజనే యులు, చీఫ్ పాటర్న్ నరసరాజు, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు. డీఈవో మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు త్యాగాలను కొనియాడారు. ఇటువంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మదనపల్లి విద్యార్థినులు చక్కటి నృత్య ప్రదర్శన చేశారు.

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా జయప్రకాష్ నారాయణ వర్మ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గా జయప్రకాష్ నారాయణ వర్మ ను నియమించినట్లు రాజంపేట జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ పాత్రికేయులకు తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అదేశాల మేరకు నియమించామన్నారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ వర్మ మాట్లాడుతూ వ్యవసాయ రైతులకు అందుబాటులో ఉంటూ దేశ ప్రధాని మోడి అధ్వర్యంలో ప్రవేశపెట్టే రైతు పథకాలను గ్రామీణ ప్రాంతాలలోని రైతుల దృష్టికి తీసుకుపోయి వారిలో చైతన్యం తీసుకువస్తామన్నారు. రైతుల అబివృద్ధి కోసం మోడి అనేక పథకాలు ప్రవేశ పెట్టారని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోని అబివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అధ్వర్యంలో రాజంపేట జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ పర్యవేక్షణలో పని చేసి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు అందరం కలిసి మెలసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమించడానికి సహకరించిన, కృషి చేసిన వారికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జయప్రకాష్ నారాయణ వర్మ ఎంపిక పట్ల స్థానిక బిజెపి కార్యకర్తలు, నాయకులు, రైతులు, అబిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

పీలేరులో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను సైతం అర్పించిన మహా పురుషుడు ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములునని యువ నాయకులు జూటూరు అరవింద్ బాబునని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తొలుత,తమ సంఘ నాయకులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను గుర్తించి స్మరించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఆర్యవైశ్య సంఘము,వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ సభ్యులు కూన సత్యనారాయణ శెట్టి, కేసర్ల బాలసుబ్రమణ్యం, రేపూరి సుధీర్, దేవతి రవి కుమార్, సోమిశెట్టి సురేష్ బాబు, పామిడి జయచంద్ర,జూటూరు అరవింద్ బాబు, ఆమూరి శివ ఫణేష్ ,ఆమూరి మహీధర్, ఆమూరి శంకర్నాథ్, ఒంటిమిట్ట బాలాజీ, అమరా సత్య, చింతల వంశీధర్, పామిడి మల్లికార్జున శెట్టి ,తిరుపాలయ్య, సోమిశెట్టి హరీష్, మువ్వల రమేష్ , రాచపల్లిఅనిల్ , శరత్, దేవతి ఆంజనేయులు శెట్టి మొదలగు వారు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ,ఎంపీ చొరవతో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్ద రెడ్డి మిధున్ రెడ్డి చొరవతో వాల్మీకిపురంలో ముస్లిం మైనార్టీ సంస్థల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గత పది సంవత్సరాలుగా వాల్మీకిపురం టౌన్ కోనేటి వీధిలో నిర్మాణం చేపట్టిన మఖాన్ గోడలకే పరిమితమై నిధుల లేమితో నిలిచిపోయి ఉండేది.సమస్యను స్థానిక ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి ఎంపీ మిధున్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకువెళ్లడంతో వెంటనే ఇరువురు ఎంపీ నిధుల ద్వారా తదుపరి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు మంజూరు చేయడంతో కోనేటి వీధి ముఖాన్ పనులు ప్రారంభించడం జరిగింది.అలాగే ఇటీవల ఎమ్మెల్యే ఎంపీ పట్టణంలో పర్యటించి మంజూరు చేసిన మసీదులు ,మఖాన్ల పనులు కూడా ప్రారంభించేందుకు స్థానికులు చొరవ చూపుతున్నారు.నిధులు మంజూరు పట్ల ముస్లిం మైనార్టీలు ఎంపీ ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: నేడు వాల్మీకిపురం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ తెలిపారు.ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు ,సర్పంచులు ,అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేద్దాం: కలెక్టర్

- జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి - మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని, ఆ మహనీయుని స్ఫూర్తితో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. బుధవారం రాయచోటి నందలి జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, జిల్లా ఎస్పి బి. కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషలతో కలిసి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాంఘిక సేవ, విద్యాభివృద్ధిలో విశేషంగా కృషి చేసిన సీనియర్ సిటిజన్స్ రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ గంగన్న మరియు సామాజిక కార్యకర్త షేక్ సాహెబ్ పీర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు తెలుగు ప్రజలు తలెత్తుకొని గర్వంగా జీవిస్తున్నారంటే అది అమరజీవి త్యాగఫలితమే అన్నారు. ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ త్యాగ ఫలితంతో 1956 నవంబర్ 1న ప్రత్యేకంగా తెలుగు భాషా ప్రయోక్త రాష్ట్రం ఏర్పడింది. మాతృ భాష తల్లి లాంటిది. తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. మన రాష్ట్రాన్ని, మన సంస్కృతిని, భాషను గౌరవించుకుంటూ మహనీయుల త్యాగాలు ఆదర్శంగా ముందుకు వెళ్దాం. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూతెలుగు భాష మాట్లాడే ప్రజలందరికీ నేడు శుభదినం. సాంకేతిక పరంగా, విజ్ఞాన పరంగా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తమ ప్రతిభను చాటుతున్నారు. శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసు శాఖకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకుంటూ, క్రమశిక్షణతో దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో రాయచోటి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినిలు "వేయి నామాలవాడా వెంకటేశుడా" అంటూ చేసిన ఆధ్యాత్మిక నృత్యం అందరిని ఆకట్టుకుంది. జాతీయ గీతాలాపనతో వేడుకలను ముగించారు. ఈ వేడుకలలో అడిషనల్ ఎస్పీ రాజకమల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామి, డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం :చింతల

విశాలాంధ్ర-కలికిరి : మండలం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమం లో చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా తమకు కుల, మత, బేధాలు లేకుండా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. కలికిరి మండలం అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు ఇంటింటా ఆశీర్వచనాలు ఎదురేగి స్వాగతాలు పలికారు. అందరి నోటా ప్రశంసల మధ్య పండగ వాతావరణం కలిగింది.ప్రజల అవసరాలను బట్టి పైప్ లైన్, కాలువలు ఇల్లులు మంజూరు చేయడం,నేటి సమస్యను వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేంపల్లి నూర్జహన్, జెడ్పీటీసీ పద్మజ, మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, వైసీపీ మండల నాయకులు సతీష్ రెడ్డి ,వేంపల్లి బావాజీ, వేంపల్లి ఫాయజ్, నాయకులు మండల స్థాయి అధికారులు, సెక్రటరీ విజేంద్ర, వైసీపీ కార్యకర్తలు సచివాల సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

అమరజీవి ఆశయాలను సాధిద్దాం

విశాలాంధ్ర- గాలివీడు : అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను సాధిద్దాం అని రవిచంద్ర పాఠశాల కరెస్పాండెట్ ప్రిన్స్ పల్ షింటో ఇమ్మానియల్, సైజు థామస్ లు పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రలోని స్థానిక రవిచంద్ర పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పొట్టి శ్రీరాములును స్మరించుకుంటూ అమర్‌హై అంటూ నినాదాలు చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ తమిళనాడు నుంచి తెలుగు వారందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలని 53 రోజుల పాటు పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్నారు.దాని ఫలితంగా 23 జిల్లాలతో కూడిన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు.ఆశయ సాధన కోసం అకుంఠిత దీక్ష, మొక్కవోని విశ్వాసంతో కృషి సల్పిన పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎన్నికైన టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును టిడిపి నాయకులు, యువత దుశ్శాలువాకప్పి భారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జగన్ రాజు మాట్లాడుతూ యువత పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని, మన నాయకుడు చంద్రబాబు నాయుడును సీఎం చేసుకుంటే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడి రాష్ట్రం అభివృద్ధి చెంది అన్ని విధాల బాగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చావన వారి పల్లి సర్పంచ్ కోటయ్య నాయుడు, తెలుగు యువత అధికార ప్రతినిధి పాండురాజు. బాసినేని బాలాజీ. రాజేష్ వర్మ. రెడ్డి తేజ. నందు. మల్లికార్జున. మోహన్ భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగు మాట్లాడే వారందరికీ ఓ ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ తన త్యాగాల ఫలితంగా తెలుగు రాష్ట్రం సాధించిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండిపల్లి భవన్ లో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. టిడిపి కార్యకర్తలు, నాయకులతో కలిసి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు పాపయ్య, మాజీ ఎంపీటీసీ మదన్, టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉమేష్, కొండారెడ్డి, వేలూరి శివయ్య, రమణా రెడ్డి, రమేష్, నాగార్జున నాయుడు, రైతు సంఘం రంగారెడ్డి, వేణు, సర్వేయర్ రవి, రాజు, శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి :ఎంపిపి

విశాలాంధ్ర-రాజంపేట : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు అక్టోబర్ 29వ తేదీన కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వారికి బుధవారం జిఎంసి కళ్యాణ మంటపంలో నాగ చంద్రశేఖర్ రెడ్డి పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించగలగాలని, ముఖ్యంగా నేటి పరిస్థితులలో యువతకు మార్షల్ ఆర్ట్స్ ఆవశ్యమని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ సాధన వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆత్మస్థైర్యంతో మెలగులుగుతారని అన్నారు. ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన ప్రాంతానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అకాడమీకి, క్రీడాకారులకు తన సహాయ సహకారాలు సదా ఉంటాయని తెలియజేశారు. మాస్టర్ సునీల్ మాట్లాడుతూ కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో ఎస్.కౌశిక్, బి.కౌశిక్, బాలాజీ లు రజత పతకాలు, బి.సాయి పవన్, రేశ్వంత్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వీరు డిసెంబర్ మాసంలో ఒంగోలులో జరగబోవు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కోచ్ కె.గంగారాం, విజయ్ భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్రంకోసం అసువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-రాయచోటి: మన కోసం మన తెలుగు జాతి కోసం మన తెలుగు భాష కోసం మన తెలుగు రాష్ట్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా...అసువులు బాసిన మహావీరుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు. ఆ మహనీయునీ త్యాగఫలమే పుణ్యఫలమే నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్ర ఏర్పడడానికి ముఖ్య కారణమని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి సురేష్ కుమార్ అన్నారు. అంతటి మహనీయునికి రాయచోటి ఆర్యవైశ్య సంఘం పక్షాన ఘన నివాళి అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి సురేష్ కుమార్ కార్యదర్శి కేపీఎల్ సత్యనారాయణ విజయ్ కుమార్ విశ్వ జవహర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బెయిల్‌పై ఎన్నారై టిడిపి శ్రేణులు హర్షం

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 53 రోజుల తర్వాత మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో ఎన్ఆర్ఐ టిడిపి కువైట్, జనసేన ఆధ్వర్యంలో నిజం గెలవాలి, ధర్మం నిలబడాలి అనే కార్యక్రమాన్ని కొండూరి వెంకట్, ప్రధాన కార్యదర్శి మల్లీ మారోతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ స్కాం కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు నిర్బంధించడం జరిగిందన్నారు. ఎట్టికెలకు గౌరవ న్యాయ స్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం తో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబికిందన్నారు.ఈ ఆనంద క్షణాలను టీడీపీ కుటుంబ సభ్యులతో, కష్టాల్లో తమ వెంట నడుస్తూ, నైతిక మద్దతు,రాజకీయ మద్దతు ప్రకటించిన జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పంచుకోవాలని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అంతకుముందు టిడిపి జనసేన నాయకులు కలిసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టిడిపి గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోదూరి, సీనియర్ నాయకులు వెనిగాళ్ళ బాల కృష్ణ,ప్రధాన కార్యదర్శి మల్లి మారోతు,కోశాధికారి మోహన్ రాచూరి,అస్మా ,హవాల్లి గవర్నరేట్ కో ఆర్డినేటర్లు ముస్తాక్, రెడ్డయ్య చౌదరీ, జనసేన నాయకులు, పత్తి సుబ్బారాయుడు,హరి రాయల్, చంద్ర శేకర్, అలీ,గ్రంధి ప్రసాద్, బీసీ సంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్,సీనియర్ నాయకులు గుండయ్య నాయుడు,మహిళా నాయకురాలు నారాయణమ్మ,అంజలి,శివ గుంద్రాతి,తిరుపతి రాజు, రవి మలిశెట్టి ,శ్రీను,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సైంటిస్టుల జాబితాలో మిట్స్ ప్రొఫెసర్స్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల కి చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ ప్రపంచంలోని టాప్ 2 సైంటిస్టుల జాబితాలో ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌సి. యువరాజ్ అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ శివయ్య మరియు మెహర్ కుల్కాని, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము కు చెందిన దిలీప్‌జి లకు ఈ ఘనత లభించిందని ఆయన అన్నారు. పరిశోధన రంగం లో చేసిన కృషికిగాను ఈ ఘనత సాధించినట్లు ఆయన అన్నారు. ఈ అధ్యాపకులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

ఫిర్యాదులపై పూర్తి నివేదిక ఇవ్వాలి: బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: ఓటర్ల జాబితా ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు అన్నారు. బుధవారం ముసాయిదా ఎన్నికల ఓటర్ల జాబితా పై రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో జరిగిన పొలిటికల్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 22 వేల ఫిర్యాదుల్లో ఇంకా సుమారు 5 వేల పైచిలుక ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని తెలిపగా బత్యాల వాటికి సంబంధించిన వివరాలను ఆ ఓటర్ల సమాచారాన్ని మాకు అందజేయమని కోరారు.టిడిపి తరపున ఫిర్యాదులను కూడా పూర్తిస్థాయిలో పరిశీలించి పూర్తి చేయలేదని వాటిని మళ్లీ మీకు అందజేస్తున్నామని ఇప్పటికైనా వాటన్నిటిని పరిశీలించి పూర్తిచేసి దానిపై ఒక నివేదికను మా ఇవాళ అన్నారు. ఓటర్ల జాబితా తికమకగా ఉందని దాన్ని కూడా కొంత సవరించాలని తెలిపారు. ఓటర్ హెల్ప్ లైన్ లో ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్న వాటిని ఆన్లైన్ చేయదానికి ఆప్షన్ లేదని ఇంకా మేము ఆన్లైన్లో చేసిన వాటికి సమాధానం నివేదిక్ కూడా ఓటర్ హెల్ప్ లైన్ లో వచ్చే విధంగా అవకాశం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. వీటిపై ఆర్డిఓకి కూడా ఒక వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పలురు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర- రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటిలోని మాసాపేట ఉన్నత పాఠశాల నందు ఉమ్మడి కడప జిల్లా యు-14,17 బాల బాలికల టెన్నికాయిట్ జిల్లా జట్లు ఎంపిక చేయడం జరిగిందని కడప జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ అరుణకుమారి, అన్నమయ్య జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ వసంత ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు జగదీశ్వరయ్య, వీరంజనేయులు, నరసరాజు, రెడ్డెయ్య, అమరనాథరెడ్డి, లలితమ్మ, చక్రపాణి, అంజి, మనోహర్ రెడ్డి, రవీంద్ర రాజు, లక్ష్మీనా రాయణ, వెంకటరాజు, లక్ష్మీదేవి, ఓబులేసు, నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి విషయాలపై ఏపీఎండిసి డైరెక్టర్ చర్చ

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి ఇందిరమ్మ కాలనీ లో వైయస్సార్ సిపి పార్టీ నాయకులతో సమావేశమైన రాష్ట్ర ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి ఈ సమావేశంలో కలికిరి ఎంపిటిసి బోగేష్ మరియు ఇందిరమ్మ కాలనీ వార్డ్ మెంబర్ ఖాదర్బాషా మాట్లాడుతూ తాగునీటి సమస్య మరియు డ్రైనేజీ కాలువలు సమస్య గురించి మాట్లాడారు. తాగునీటి సమస్య తీర్చే దానికి వెంటనే రెండు బోర్లు ఇందిరమ్మ కాలనీ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మల్లికార్జున కలికిరి సోషల్ మీడియా భాను ప్రకాష్, రామిరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఉల్లి ధరలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉల్లి ధరల పెరుగుదల ప్రభావం ఏపీ పైనా పడుతుంది. గత వారం రోజుల్లో ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.అసలే ఉత్పత్తి తగ్గడం నాఫెడ్ నుంచి వస్తున్న ఉల్లిపాయలు డిమాండ్ తగ్గట్టుగా లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వారపు సంతలలో 40 నుండి 80 రూపాయలు వరకు ధరలు పెరుగుతూ వస్తున్నాయి.రైతు బజార్లతోపాటు సూపర్ మార్కెట్లలోనూ ఇతర షాపుల్లోనూ ఉల్లి ధరలు అంతకంతకు పెరుగుతున్నాయి సామాన్య ప్రజలు నాలుగు రకాలు కొనే కూరగాయలు ఒక ఉల్లికే అంత ధర పెట్టలేక పోతున్నారు.నేడు వాల్మీకిపురం సంతలో 50 నుండి క్వాలిటీ 80 రూపాయల వరకు ఉల్లి ధర పలికింది.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE: THAMBALLAPALLE
O.S.No. 34 / 2021
Plaintiffs: Sri Thamballa Siva Prasad and another
- Versus -
Defendants :Sri Thamballa Sreenivasulu and another
Suit summons to Defendant Nos.1 and 2
To,
D-I: Sri Thamballa Sreenivasulu
D-2: Sri Thamballa Mohan @ Chandra Mohan,
Both are sons of Late T.Mallaiah, R/at Mallaiahgaripalle, H/o Siddavaram, Peddamandyem Mandal, Annaamayya District
Sirs,
The above matter stands posted for your appearance on 27-11-2023 for your appearance, hence you both have appear before the above said Court on 27-11-2023 at about 10.30 AM either in person or through your counsel and file your objections, if any failing which the matter will be decide against both of you as exparte.
// By order of the Court //
Meda Lakshmi Kanth, B.Com, LLB,
Advocate for Plaintiff, Thamballapalle

పెచ్చులూడుతున్న ఎంపీడీవో కార్యాలయ పైకప్పు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండల అభివృద్ధి కార్యాలయంలోని పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయి. బుధవారం మాజీ జెడ్పిటిసి అందరూ రామకృష్ణారెడ్డిని ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఉప్పుటూరు భాస్కర్ బాబు పెచ్చులూడుతున్న పరిస్థితిని వివరించడంతో తక్షణమే పరిశీలించి సిమెంట్ పెచ్చులు ఒక్కసారిగా పడుతున్న దృశ్యమును పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అక్కడ దృశ్యాలు చూసి ఫర్నిచర్ కంప్యూటర్లు కుర్చీలు దెబ్బతింటాయని విధులు లేని సమయంలో పేచ్చులు ఊడిపడడంతో ప్రమాదం తప్పిందన్నారు. తక్షణమే ఎంపీడీవో కార్యాలయ ఫర్నిచర్‌ను స్థానిక వెలుగు కార్యాలయంలోకి మార్చవలసిందిగా మరియు విధులు కూడా అక్కడే నిర్వర్తించుటకు సిబ్బందికి ఆదేశించారు. పేరుకేమో ఎంపీడీవో కార్యాలయం అక్కడ వసతులు సౌకర్యాలు చూస్తే అధ్వానంగా ఉన్నాయి. టైం బాగుంది ఎవరూ విధుల్లో లేని సమయంలో పెచ్చులు పడ్డాయి. కానీ పనివేళలో పడితే పరిస్థితి ఏంటి అంటూ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈయన వెంట సిద్ధవటం పెంచల్ రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ సుబ్బరాయుడు, ఈశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదలపై ఊరూరా తెలుగు తమ్ముళ్లు సంబరాలు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం భాకరాపేట కూడలిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు విడుదలపై భాకరాపేటలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని చాటుకున్నాయి. రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆధ్వర్యంలో భాకరాపేట కూడలిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ నాయుడు సారథ్యంలో భారీగా బాణాసంచా పేలుస్తూ నిజం గెలిచింది అంటూ సంబరాలు చేసుకున్నారు నిజం గెలవాలి అనేదానికి చంద్రబాబు నాయుడు బెయిల్ పై రావడం న్యాయస్థానంలో నిజం గెలిచిందని పూర్తిగా స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసు నుండి నిర్దోషిగా బయటికి వస్తారని వైసిపి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ప్రజల మీకిచ్చిన గడువు అయిపోతుండగా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజల్లో చంద్రబాబు నాయుడు తిరగకుండా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూ ఉన్నారని రాష్ట్రంలో ఉన్న ప్రజలు చేసిన పూజ ఫలాలు వల్ల న్యాయస్థానంలో న్యాయం గెలిచిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు బీసీ సెల్ స్టేట్ కార్యనిర్వాహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు బిసి సెల్ పార్లమెంటు కార్యదర్శి కృష్ణ యాదవ్ అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు సీనియర్ పార్టీ నాయకులు చెంచయ్య నాయుడు అసెంబ్లీ బీసీ కార్యదర్శి రాజశేఖర్, ముస్లిం మైనారిటీఅధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు ఉప్పరపల్లి వార్డు మెంబర్ ప్రతినిధి పొట్ట శివ తదితర మండల కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

టీవీకె సంఘం నాయకులకు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన బొల్లు సోమశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మిశెట్టి చంద్రశేఖర్‌లకు తొగటవీర క్షత్రియ కుల బంధువులు చౌడం సూరిబాబు, గాలి రవిప్రకాష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. నగర పరిధిలోని కృష్ణాపురంలో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి మాత ఆలయ సన్నిధిలో వారికి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ హాజరై బొల్లు సోమశేఖర్, బొమ్మి శెట్టి చంద్రశేఖర్‌లను సత్కరించారు. తొగట వీర క్షత్రియ కుల బంధువులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ముందు భాగాన ఉంటున్న వారి ఇరువురిని సత్కరించుకోవడం అభినందనీయమని ,ఇలాంటి మంచి కార్యక్రమానికి చౌడం సూరిబాబు ముందుకు వచ్చి ఆత్మీయ సత్కారం నిర్వహించడం ఎంతైనా సంతోషమన్నారు. మనవారిని మనం గౌరవించుకునే సాంప్రదాయానికి ప్రతి ఒక్కరూ శ్రీకారం చుట్టాలన్నారు. పదవులు పొందిన వీరు కుల బంధువులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అనంతరం సత్కార గ్రహీతలు బొల్లు సోమశేఖర్, బొమ్మిశెట్టి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. బీసీ కులగణననుచేసి జనాభా ప్రకారం చట్టసభలలో పెద్దపీట వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల బాంధవులు గాలి రవి ప్రకాష్, ఉమ్మడి సెట్టి సుబ్రమణ్యం, కొయ్యగూరకొండయ్య, బడిగిన్సల వేణు, గంజికుంట కృష్ణ, చెన్నా శ్రీనివాసులు, కాటా పృధ్వి గోవింద్ శ్రీకాంత్, గాలి రామాంజనేయులు, కొరముట్ల శివ, సంగీనాథం రామసుబ్బయ్య, పల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం సీఎం వైఎస్ జగన్

మండల వైసీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులురెడ్డి



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు సృష్టించి దేశానికే కాకుండా ప్రపంచానికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శమయ్యారని ఒంటిమిట్ట మండల వైసీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు ఒంటిమిట్ట మండలంలోని హరిత కల్యాణ మండపం నందు జగనన్నే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ ముఖ్య నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ పెట్టి గాంధీజీ కలలు గన్న స్వరాజ్యాన్ని తిరిగి తెచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో ఆంధ్ర ప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను రాజంపేటకు శాసనసభ్యులుగా మేడా మల్లికార్జునరెడ్డిలను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మేడా మల్లికార్జునరెడ్డి మనసున్న మనిషి అని పేదల పాలిట పెన్నిధి అని ఇలాంటి నాయకులు రాజంపేటకు దొరకడం మన అదృష్టమన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ కోసం ఉద్యమిస్తాం

నవంబరు 8 విద్యాసంస్థల బంద్ పోస్టర్ విడుదల

విభజన హామీల అమల్లో మోడీ ప్రభుత్వం ఘోర విఫలం

విశాలాంధ్ర-పీలేరు:అనేక పోరాటాలు 32 మంది విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు అయినటువంటి విశాఖకు ఫ్యాక్టరీ మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని, యువజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 8న వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ,మద్దతిచ్చే సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలకు బంద్ కు పిలుపునిచ్చారు. మంగళవారం పీలేరులోని ప్రముఖ కళాశాల వద్ద విద్యాసంస్థల బంద్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, టి ఎల్ వెంకటేష్ , జక్కల వెంకటేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎన్టీఆర్ నసీఫ్ ముబారక్, ఎన్ఎస్ యుఐ శ్రీకాంత్ ,సంపత్, డి బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దే భాను ప్రకాష్, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్, తదితరులు మాట్లాడుతూ లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటు కరణ చేసి ఆదానికి అప్పగించే కుట్రలో భాగంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం కార్మికులు ప్రజాసంఘాలు చేస్తున్న ఆందోళన నవంబర్ 8 నాటికి 1000 రోజులవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల, మద్దతు ఇచ్చే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అత్యంత వెనకబడినటువంటి రాయలసీమ జిల్లాల్లో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని హామీ ఇచ్చిన నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో అమలు కావడం లేదని ఆరోపించారు. కడపలోక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం వల్ల రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ పడుతుందని వందల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన హామీల అమలు చేయడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను బిజెపి మోసం చేస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సమరశీల పోరాటానికి విద్యార్థి యువకులు సిద్ధం కావాలని, అన్ని విధాలుగా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు విభజన హామీలు ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం అవుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వపై ఉద్యమాలు కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో విద్యార్థి యువ నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవ మతానికి ప్రాధాన్యతను కల్పించండి

టిడిపి రాష్ట్ర క్రిష్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎంపి సురేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం మతసామరస్యానికి ఐక్యతకు పుట్టినిల్లు లాంటిదని, అన్ని మతాలకు సమాన హక్కులు సమాన విలువలు కల్పించాలని ఇందులో ఒకరికి ఎక్కువ మరొకరికి తక్కువ చేయటం తగదని సర్కిల్ల ఏర్పాట్లలో హిందువులను, ముస్లింలను చూసినట్లు క్రైస్తవులను ఎందుకు చూడటం లేదనేది భాధ కలిగిస్తోంది. నగర అభివృద్ధిలో భాగంగా, ప్రజా ప్రతినిధులు అధికారులు, విశాలమైన రోడ్లు సర్కిళ్లను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. కడప నగరంలో వివిధ మతాలు వివిధ జాతులు వివిధ వర్గాల ప్రజలు ఐక్యంగా జీవిస్తున్నారు. అయితే కడపలోని మాసాపేట సర్కిల్ నందు హిందువులకు సంబంధించిన దేవుని కడప ఆలయ నమూనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అలాగే అల్మాస్ పేట సర్కిల్ నందు ముస్లిం మతానికి సంబంధించిన దర్గా నమూనాను ఏర్పాటు చేస్తున్నట్లు పత్రికల ద్వారా తెలిసింది. అయితే ఇందులో క్రైస్తవులకు సంబంధించిన ఏ నమూనాలు లేవని క్రైస్తవ ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో కాని! క్రైస్తవ సముదాయాలు కలిగిన ప్రాంతాలలో కాని ఆయా సర్కిల్ నందు క్రైస్తవ మత చిహ్నాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. దేవుని కడప శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కడప అమీన్ పీర్ దర్గా, మరియాపురం క్రెథిడల్ చర్చిలు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక రంగంలో గుర్తించబడ్డాయని అన్ని మతాలను సమ దృష్టితో చూసే విధంగా పాలకులు అధికారులు క్రైస్తవ నమూనాను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. కడప జిల్లాకు క్రైస్తవుల సేవలు ఎంతో ఘనమైనవని, అన్నమయ్య, వేమన,పోతులూరి బ్రహ్మం రాసిన తాళపత్రాలు శిథిలమై పోతున్న రోజుల్లో వాటిని సేకరించి భద్రపరచి అచ్చు వేయించి తెలుగును బ్రతికించినవారు తెలుగు సూర్యుడు చార్లెస్ ఫిలిప్ సిపి బ్రౌన్ వారిని, కడప జిల్లాకు మొదటి కలెక్టర్‌గా సేవలు అందించిన వారు సర్ థామస్ మన్రో వారని నిర్జన ప్రాంతానికి మరియపురం అని నామకరణం చేసి విద్య, నివాస, ఉపాధి ఆహార ఆధ్యాత్మిక సంస్థలను నెలకొల్పిన ఫాదర్ కంబ్లిష్ వారు, ఇంకా అనేకులు ఈ ప్రాంతంలో పనిచేశారు.ప్రభుత్వం కడప జిల్లాను పర్యాటక అబ్బుగా మార్చేందుకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ఉండే పురాతన ఆలయాలు కోటలు ప్రాచీన నిర్మాణాలకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేయడం అభినందనీయం. కడప నగరంలో దేవుని కడప ఆలయం పెద్ద దర్గాలాగే, మరియాపురం వద్ద లేదా, కార్పొరేషన్ ఎదురుగా ఉన్న ఎన్‌పిజి చర్చి సర్కిల్ వద్ద, లేదా సిఎస్ఐ సెంట్రల్ చర్చి వద్ద క్రైస్తవ నమూనాను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.నగరం లో సియోన్ పురం, రాజారెడ్డి వీధి, ప్రకాష్ నగర్, ఎర్రముక్కపల్లె, ప్రాంతాల్లో క్రైస్తవులు ఎక్కువగా నివసిస్తున్నారని అందులోను ఒక వీధికి క్రిష్టియన్ లైన్ పేరు ఉంది కావున కడప క్రైస్తవుల చరిత్రను దృష్టిలో ఉంచుకుని నగరంలో క్రైస్తవ నమూనా ఏర్పాటు చేయగలరు. అలా చేయక పోతే రానున్న రోజుల్లో తమ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది. కావున మూడు మతాలకు సమంగా సముత స్థానం కల్పించాలని కోరుతున్నాము. ఈ సమావేశంలోపాల్గొన్నవారు క్రైస్తవ నాయకులు దివాకర్, జాన్సన్, రాజన్న పాల్గొన్నారు.

పెండింగ్ రహదారుల పనులును త్వరితగతిన పూర్తి చేయాలి

– ఆర్ అండ్ బి జిల్లా అధికారితో చర్చించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:నియోజక వర్గ పరిధిలోని పెండింగ్ రహదారుల పనులును త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి జిల్లా అధికారి సహదేవరెడ్డికి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని తన కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులుతో నియోజక వర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధి, పలు భవనాల నిర్మాణాల అభివృద్ధి పనులు, క్రికెట్ స్టేడియం నిర్మాణాలుపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ఠాణా-ఆంజనేయ సర్కిల్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిసూచించారు. 40 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనాల మ్యాపులును ఆయన పరిశీలించి అధికారులుకు పలు సూచనలును అందచేశారు. కలెక్టర్ బంగ్లా పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు.గాలివీడు పట్టణంలో నాలుగు వరుసల రహదారి విస్తరణలో భాగంగా డ్రైనేజీ, వీధి లైట్ల నిర్మాణాలుకు అవసరమైన నిధుల ఏర్పాటుపై చర్చించారు.క్రికెట్ స్టేడియం నిర్మాణంలో భాగంగా రహదారి, గ్యాలరీ,డ్రైనేజీల నిర్మాణాలకు ఎస్టిమేషన్లును తయారు చేయాలన్నారు.అదే విధంగానే బాస్కెట్ బాల్,వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణాలుకు కూడా ఎస్టిమేషన్లును తయారు చేయాలని అధికారులుకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపి స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, ఆర్ అండ్ బి డిఈ వెంకట సుబ్బయ్య, ఏఈ లు గిరీశ్వర రావు , యూసుఫ్ లు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి కృషిలో డాక్టరేట్ పొందడం అభినందనీయం

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: వివిధ ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తూ గ్రామీణ పట్టణ ప్రాంతాల సమాజాభివృద్ధిలో కృషి చేసినందుకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ పాండిచ్చేరి వారి నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన జిల్లా సెరికల్చర్ అధికారి రాజశేఖర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ బుధవారం తన ఛాంబర్లో అభినందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ జారీ చేసిన గౌరవ డాక్టరేట్ ధ్రువీకరణ పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా రాజశేఖర్ రెడ్డి అందుకున్నారు. అక్టోబర్ 28న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ యూఎస్ఏ వారు పాండిచ్చేరిలో నిర్వహించిన కాన్వకేషన్ లో... గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని కమ్యూనిటీ డెవలప్మెంట్ స్పెషలైజేషన్ సోషియాలజీలో జిల్లా సిరికల్చర్ అధికారి పి.రాజశేఖర్ రెడ్డి కి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయబడింది. పి రాజశేఖర్ రెడ్డి 38 సంవత్సరాల ప్రభుత్వ సర్వీసులో వివిధ కేడర్లలో ప్రభుత్వ సేవలను అందించారు. అనేక రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి అవార్డులను పొందారు. ఈ డాక్టరేట్ ప్రధానంగా... అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిగా జిహెచ్ఎంసిలో సేవలందించినందుకు, హైదరాబాద్ ఎంసిఆర్హెచ్ఆర్డి ఇనిస్టిట్యూట్లో అర్బన్ డెవలప్మెంట్ స్టడీ డైరెక్టర్ గా, కోవిడ్ కాలంలో రెండు సంవత్సరాల పాటు రాయచోటిలో జిల్లా ప్రత్యేక అధికారిగా మరియు నోడల్ అధికారిగా విశేష సేవలు అందించినందుకు, వైయస్సార్ జిల్లాలో పర్యాటక శాఖ అభివృద్ధికి చేసిన కృషిని తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రధానం చేయడం జరిగింది. ఈయన విద్యాపరంగా సిరికల్చర్ సోషియాలజీ కో-ఆపరేటివ్స్ అండ్ మేనేజ్మెంట్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు. 1962లో అనంతపురం జిల్లా కదిరిలో జన్మించారు. వీరి తండ్రి రామకృష్ణారెడ్డి కదిరి డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్. విధి నిర్వహణలో మరింత బాధ్యతగా ప్రభుత్వ లక్ష్యాలను అందుకోవడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

ఏపీ మాల మహానాడు నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ శేఖర్ వర్గం, రాయలసీమ అధ్యక్షులు ఇల్లారి సురేష్ ఆధ్వర్యంలో ఏపీ మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు జాగట విజయ శేఖర్ హాజరై నూతన కార్యవర్గానికి పత్రాలు అందజేశారు. బుధవారం తన సొంత కార్యాలయంలో కడప నగర అధ్యక్షులుగా చెంచుల డేవిడ్ సత్యరాజు, సిటీ ఉపాధ్యక్షులుగా నేతి గాని మనీ, కడప సిటీ కార్యదర్శిగా వరప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంజీవయ్య, ప్రొద్దుటూరు తాలూకా ఉపాధ్యక్షులుగా ఆకుమల్ల పురుషోత్తం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ శేఖర్, రాయలసీమ అధ్యక్షులు ఇల్లారు సురేష్ లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో డబ్బులకు ప్రలోభ పడకుండా మంచి నాయకుని చూసి ఓటు వేసి ఎన్నుకోవాలి అన్నారు. అనంతరం కడప నగర అధ్యక్షులు డేవిడ్ సత్యరాజు మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ పదవి అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు, రాయలసీమ అధ్యక్షునికి, జిల్లా అధ్యక్షునికి,కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు భాస్కర్, స్టేట్ కన్వీనర్ విన్సెంట్, జిల్లా యూత్ అధ్యక్షులు జాగట దినేష్, జమ్మలమడుగు యూత్ అధ్యక్షులు జాగట దీపక్, కడప నగరం మహిళా అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు మండలం వేపులబైలు రైతు భరోసా కేంద్రం పరిధిలోనిరెడ్డివారిపల్లెలో రైతు భరోసా కేంద్రం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం కే రత్న శేఖర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరిగింది. పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వైవి రమణ రావు మాట్లాడుతూ రైతులు విత్తన శుద్ధి చేసుకోవడం వలన ముక్క కుళ్ళు ,వేరు కుళ్ళు ,వేరు పురుగు, విత్తన కుళ్ళు వంటి వాటిని నిర్మూలించుకోవచ్చు అని తెలిపారు.కేవీకే ఎస్ఎంఎస్, పీరు సాహెబ్ మాట్లాడుతూ వేరుశనగ మరియు వరిలో మేలైన యాజమాన్య పద్ధతులను, పాటించవలసిన సస్యరక్షణ చర్యలను గురించి వివరించడం జరిగింది. రవి ఎక్స్టర్నల్ గ్యాప్ సర్టిఫికేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ పొలంబడి రైతుల వద్ద నుండి అన్నమయ్య ఎఫ్ పి ఓ ద్వారా గ్యాప్ సర్టిఫికేషన్ ఇస్తున్నామని తెలిపారు. దీనివలన రైతులు వ్యవసాయ ఉత్పత్తులను అధిక ధర పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డి డి ఏ సావిత్రి , ఏ డి ఏ ఎం.వి శ్రీకాంత్ , టి ఏ కరుణాకర్ రెడ్డి ,కె.వి పల్లి మండలం వ్యవసాయ అధికారిని శ్రావణి, పీలేరు మండల వ్యవసాయ అధికారిని ఓ.రమాదేవి ,ఏ ఈ ఓ లు .నజీర్, అల్తాఫ్, ఇంద్ర ,అనిత రైతు భరోసా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట : పట్టణ పరిధిలోని యల్లటూరు భవన్ నందు మాజీ డిఆర్డిఏ రాష్ట్ర అధికారి, రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు రాజీలేని పోరాటం చేసి, తన ప్రాణాలు సైతం అర్పించి ఆంధ్ర రాష్ట్రాన్ని అవతరించేలా చేశారని అన్నారు. పొట్టి శ్రీరాములు లాంటి వ్యక్తులు 11 మంది ఉంటే ఒక సంవత్సరం లోపల మన దేశానికి స్వాతంత్రం తెచ్చేవారని గాంధీజీ అన్నారంటే ఆయన అకుంఠిత దీక్ష, పోరాట తత్వం ఎలాంటిదో తెలుస్తుందని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుపై త్యాగాలు చేసిన ఎందరో మహనీయులను గుర్తు చేసుకుంటూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ రాక్షస పాలన నుండి విముక్తి కల్పించేందుకు ప్రజలు ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శింగంశెట్టి నరేంద్ర, మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, పి.వి.ఆర్ కుమార్, నాసిర్ ఖాన్, పత్తి నారాయణ, మౌలా, తోట సురేష్, చిట్టే భాస్కర్, భీమినేని రమేష్, అఫ్రోజ్, సుబ్బరాజు, సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులయులకు పునర్నివాసం కల్పించాలి

జిల్లా కలెక్టరుకు వినతి చేసిన ఎమ్మెల్సీ సి.ఆర్.సి..

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జవాద్ తూఫాన్ కారణంగా రాజంపేట నియోజకవర్గం అన్నమయ్య ప్రాజెక్టు తెగి భారీ స్థాయిలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగి నిరాశ్రయులైన వారిని ఆదుకోవడం తగిన శ్రద్ధ తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య విజ్ఞాపన పత్రం ద్వారా కోరారు. బుధవారం ప్రాజెక్టు పరిధిలో నష్టపోయిన గ్రామాలు వాటి వివరాలను పొందుపరుస్తూ తయారుచేసిన వినతి పత్రాన్ని ఎమ్మెల్సీ ప్రతినిధి జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న పులపత్తూరు, మండపల్లి, తొగురుపేట, రామచంద్రాపురం, హేమాద్రివారి పల్లి, పుల్లారు గ్రామాలలో నిరాశ్రయులయిన ప్రజలకు పునర్నివాసం వివరాలను అందులో క్రోడీకరించారు. 2021 వ సంవత్సరం నవంబర్ మాసంలో జవాద్ తూఫాన్ (వరదల) విధ్వంసం కారణంగా రాజంపేట, పులపత్తూరు, మండపల్లి, తొగురుపేట, రామచంద్రాపురం, హేమాద్రివారి పల్లి, పుల్లారు గ్రామాలలో ఎంతోమంది తమ ఆస్తి, ప్రాణాలు, నివాసాలను మరియు పశు సంపద కోల్పోవడం జరిగిందన్నారు. దీంతో పంటలు నీట మునిగీ ఎంతోమంది నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు. తనతోపాటు అనేకమంది ప్రజలు ముందుకు వచ్చి నిస్వార్థంగా సహకారాన్ని అందించారు. అలాగే ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి వితరణ అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి నిరాశ్రయులయిన వారికి స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారన్నారు. వరద బాధితులకు అన్నివిధాలా ఆదుకుంటానని అభయం ఇచ్చిన ప్రకారం బాధితులకు అండగా ఉంటానని పత్రికా ముఖంగా మరొక్కమారు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై ప్రత్యేక చొరవ చూపి పునరావాస కార్యక్రమాలను పూర్తి చేసి వారిని ఆదుకోవాలని ఎమ్మెల్సీ రామచంద్రయ్య కోరారు.